సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way



మన చౌరాస్తా దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులు, వీక్షకులు.. ప్రకటన కర్తలు వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు..

## వినాయక చవితి శుభాకాంక్షలు

**గమనిక :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా 'మన చౌరాస్తా' కార్యాలయానికి నేడు సెలవు. గురువారం సంచిక వెలువడదు.

సంపుటి : 02 | సంచిక : 115 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 27.08.2025




## మట్టి వినాయకులనే పూజిద్దాం..
# పర్యావరణాన్ని రక్షిద్దాం..

2లో










# సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయండి

- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్**

**జనగామ, మన చౌరాస్తా :** సెప్టెంబర్ 1 నుంచి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్ పిలుపునిచ్చారు . మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సింగార రమేష్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటరానితనం పోవాలని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బతకాలని జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో భూములు దక్కడమే కాకుండా స్వేచ్ఛ దక్కిందని అన్నారు. నిజాం, రజాకార్లు, జాగిర్దారులు, జామిందార్లు, భూస్వాములు అఘాత్యాలకు పాల్పడుతున్న సందర్భంలో ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన సాయిధ రైతాంగా పోరాటపలితంగా 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచడమే కాకుండా 3000 గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4 వేల మంది అమరులైనారని అమరుల యా దిలో ఈ సాయుధ పోరాట కార్యక్రమాలు వివిధ రూపాల్లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అహల్య, సాంబరాజు యాదగిరి, బొట్లశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్, పుత్కనూరు ఉపేందర్, మునిగల రమేష్, బోడ నరేందర్, భూక్య చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్, నాయకులు మాచర్ల సారయ్య, బొడ్డు కరుణాకర్, మదర్, బొట్ల శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.










# తరిగొప్పులలో కలెక్టర్ విస్తృత పర్యటన

- ఫర్టిలైజర్ షాప్, కేజీవీబీ, జడ్పీ హై స్కూల్, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**తరిగొప్పుల, మన చౌరాస్తా :**

జిల్లాలోని తరిగొప్పుల మండలంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆగ్రోస్ సేవ కేంద్రాన్ని, పలు ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ సందర్శించి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అమ్మకాలు పూర్తి అయ్యేంత వరకు ఫర్టిలైజర్ షాప్ యజమానులు సరిపడా సిబ్బందిని పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలిగించ కుండా సేవలందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కేజీవీబీకి వెళ్లి మధ్యాహ్న భోజన తయారీకి వాడుతున్న వంట సరుకులను, పప్పు ధాన్యాలను, కూరగాయలను పరిశీలించారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల



దగ్గరికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక, మొరం సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓలు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకుని లబ్ధిదారుల ఇబ్బందులు పరిష్కరించాలన్నారు. చివరగా జడ్పీ హైస్కూల్ కి వెళ్లి ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి చదువు ఎలా సాగుతుందని తెలుసుకున్నారు. పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమం లో వ్యవసాయ, విద్య శాఖ అధికారులు ఉన్నారు.

# మట్టి గణపతులను పంపిణీ చేసిన జడ్జి

**గజ్వేల్, మన చౌరాస్తా :** గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెనరాజ్ పండరి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గజ్వేల్ కోర్టు ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి విగ్రహాలతో పాటుగా గన్నీ బ్యాగులను పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.






# మట్టి వినాయకులనే పూజిద్దాం..

- **అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ, మన చౌరాస్తా :** వినాయక చవితి పండుగకు మట్టి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరేందుకు వివిధ ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియోగించరాదన్నారు. మట్టి ప్రతిమలను పూజించి సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఉపాధి హామీ ఈసీ



**మద్దూరు, మన చౌరాస్తా :** మద్దూరు మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఈసీ బండకింది పరుశరాములు రూ.11, 500 లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీకి చిక్కారు. మెదక్ జిల్లా డీఎస్పీ సుదర్శన్ ఇందుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న ఈసీ పరుశరాములపై ఈనెల 25న తమకు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఫిర్యాదు దారుడి నుంచి ఈసీ రూ.11,500 లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు తమను ఆశ్రయించాడని చెప్పారు. దీంతో పరుశరాములు తన కార్యాలయంలో బాధితుడు నుంచి డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నామన్నారు. అలాగే అతని ఇంటి వద్ద సోదాలు నిర్వహిస్తూ ఈసీని కస్టడీ లోకి తీసుకున్నట్లు తెలిపారు.



# జనగామలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** దేశ వ్యాప్తంగా ప్రతి రోజు ఏదో ఒకచోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభ్యుత్వాలు చోద్యం చూస్తుందని తక్షణమే న్యాయవాదుల భద్రత, రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఐలు జనగామ జిల్లా కన్వీనర్ గాజుల రవీందర్ అన్నారు. కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఐలు జనగామ జిల్లా కోకన్వీనర్ మహేశ్వరం బద్రీనాథ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సోమవారం ఓ కేసు విచారణలో భాగంగా అడ్వకేట్ కమిషన్ గా నియమితులైన కూకట్ పల్లి హైదరాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ కోర్టు వారెంట్ అమలు చేస్తున్న సందర్భంగా జేడీఆర్ లు, వారి అనుచరులు కర్రలతో దాడి చేయడంతో న్యాయవాది శ్రీకాంత్ కు గాయాలు అయ్యాయని తెలిపారు. ఇది కేవలం ఒక వ్యక్తిగత న్యాయవాదిపై జరిగిన దాడి కాదని న్యాయవాద సమాజంపై, కోర్టు గౌరవంపై జరిగిన తీవ్రమైన దాడి అని అన్నారు. ప్రభుత్వాలు ఈ దాడులను అరికట్టడంలో విఫలమయ్యాయని విమర్శించారు. దోషులపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐలు కోకన్వీనర్ వట్టేపు వినయ్ కుమార్, గద్దల అమృత రావు, మీడియా ఇంచార్జి బిట్ల గణేష్, సీనియర్ నాయకులు ఎ.లక్ష్మణస్వామి, కమిటీ సభ్యులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, మోతే సంపత్, బాలబోయిన సంపత్, చాగంటి శ్రీనివాస్, బస్కుల ఠాగూర్, కామిని శ్రావణ్ కుమార్, పోగుల కార్తిక్, పర్వతం వంశీ కృష్ణ, ముస్తాల కృష్ణంరాజు పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లన్న హుండీ లెక్కింపు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కింపును చేపట్టారు. శ్రావణ మాసం పూర్తి చేసుకున్న సందర్భంగా 46 రోజుల హుండీని లెక్కించారు. ఇందులో భాగంగా స్వామివారికి నగదు రూపంలో రూ45,79,870, 44 గ్రాముల మిశ్రమ బంగారం, మిశ్రమ వెండి 004కి 300 గ్రాములు, 83 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. శివరామకృష్ణ భజన మండలి సేవాసమితి సభ్యులు హుండీను లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అన్నపూర్ణ, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్, సహాయ కార్యనిర్వాహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు జయప్రకాశ్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, కాగిత మోహన్ రెడ్డి, అంజిరెడ్డి, చిగిరి కొమరయ్య, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, ఆలయ అర్చకులు పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నరసింహాచారి, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

■ **హుస్నాబాద్‌లో బీజేపీ నిరసన**




**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్ నేతృత్వంలో బీజేపీ నాయకులు హుస్నాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాదాసు రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. 20 నెలలు గడిచినా 'ఆరు గ్యారంటీలు' అనే పేరుతో 420 హామీలు ఇచ్చి ఒక్కదానినీ అమలు చేయలేదని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు రూ.2,000 నుంచి రూ.4,000 పెంచుతామని ఇచ్చిన హామీలు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సహాయం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. వెంటనే హామీలను అమలు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వెల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరాం, కోశాధికారి బుర్ర రాజు, సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్డండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, నారోజు నరేష్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షుడు బొనగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి విగ్రహాల పంపిణీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు వినియోగించాలని సల్వాది మోహన్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఉచితంగా మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులు వినియోగం వల్ల నీరు, భూమి కలుషితం అవుతుందని భక్తులకు అవగాహన కల్పించారు. ప్రకృతి సహజ సిద్ధంగా లభించే మట్టి వినియోగం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని, సంప్రదాయ ఆచారాలను కాపాడుకోవచ్చని అన్నారు. సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది రాములు, రమేష్, ఓం ప్రకాష్ భక్తులు పాల్గొన్నారు.



**కొమురవెల్లి ఆయలంలో...**

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులచే మట్టి గణపతులను తయారుచేసి కొమురవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అన్నపూర్ణ మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వాళ్ల చాలా శ్రేష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఏఈఈ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతే రాజంటిరి.. యూరియా కొరత ఎంటీ?

■ **అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్**



**భీమదేవరపల్లి, మన చౌరా స్తా :** దేశవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అర్థరాత్రి నుంచే గోదాముల వద్ద క్యూలలో నిలబడి ఇబ్బందులు పడుతున్న దృశ్యం బాధాకరమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఒక రైతుకు ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్న పరిస్థితి ఉన్నదని, కానీ ఒక ఎకరానికి ఒక బస్తా సరిపోదని పేర్కొన్నారు. ఈ కారణంగా వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలతో సహా రైతులు గంటల కొద్దీ క్యూలలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు రైతులు బీపీ, షుగర్ సమస్యలతో సొమ్మసిల్లిపోతున్న సంఘటనలు మీడియాలో కనిపిస్తున్నాయని తెలిపారు. రైతే రాజు అని చెప్పుకునే ప్రభుత్వం రైతులను ఇలా ఇబ్బందులకు గురిచేయడం ఎందుకు? పిండి బస్తాలు, పిచికారీ మందులు, కూలివారి కూలీలు, వడ్ల బస్తాల రేట్లు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కనీసం యూరియా కూడా అందకపోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున, ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# భజరంగ్‌కు మంత్రి అభినందన



**నల్లగొండ, మన చౌరాస్తా:** ఫొటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్ ఫొటోగ్రఫీ పోటీలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సాక్షి సీనియర్ ఫొటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్ ను మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఫొటోగ్రఫీలో ఇప్పటి వరకు 80 అవార్డులు రావడం జిల్లాకే ఖ్యాతి అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా సాక్షి సీనియర్ ఫొటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్, భిక్షపతి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో దేవాదుల పనులు పూర్తి : కడియం



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ఏడాదిలో దేవాదుల పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర2025 కార్యక్రమంలో భాగంగా లింగాలఘణపురం మండలంలోని కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, లింగాలఘణపురం, నేలపోగుల, కొత్తపల్లి, వడిచర్ల, నెల్లూట్ల గ్రామాలలో రూ.2 కోట్ల 75లక్షలతో చేపట్టే పలనులకు ఎమ్మెల్యే కడియం శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలోని యోజకవర్గ ప్రజలకు సాగు నీటిపై ఒక స్పష్టమైన హామీ ఇచ్చానని, దానికి అనుగుణంగానే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అనేక సార్లు నీటి పారుదల శాఖ అధికారులతో దేవాదుల ప్రాజెక్టుపై సమీక్షా సమావేశాలు నిర్వహించానని తెలిపారు. దేవాదుల ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లక్షా 20వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని దానికి చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు 150కోట్లు మంజూరు చేయించానని అన్నారు. ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద 38వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలో 18వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. మొట్టమొదటి సారిగా జీడికల్ దేవస్థానం చెరువుకు గోదావరి జలాలు తీసుకు వచ్చానని అన్నారు. గండి రామారం కుడి కాలువ ద్వారా 5వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు 26కోట్లతో చేపట్టిన పనులు పూర్తి అయ్యాయని ఈ నెల 29 లేదా 30న లిఫ్ట్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్యాకేజీ 6 ఫెజ్ 3 ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 80వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని దీనిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రూ.1015కోట్ల తో ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే మంజూరు వస్తుందని వివరించారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, పీఆర్ డీఈ, ఎంపిడివో, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలి

- స్టూడెంట్ డైరీ నిర్వహించాలి
- కాంప్లెక్స్ సమావేశాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా




**జనగామ, మన చౌరాస్తా :** విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పర్చాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యే విధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటూ, వినయ విధేయలతో సేవా గుణం అలవర్చుకుంటూ విద్యతో పాటు క్రీడలులో పాల్గొనేలా చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విజేతగా నిలవాలన్నారు. దిక్సూచి కింద 8 అంశాలని ప్రణాళికా బద్దంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థికి ఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటివారితో అవగాహనతో మాట్లాడేలా కృషి చేయాలన్నారు. సమాజంలో మహిళలు, వృద్దులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు. అంతకుముందు జిల్లాను ఎన్ఏఎస్‌లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్రభాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు పింఛన్ కిట్లు


అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్ ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 167 సెట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత , ఏపీడీ నూరోద్దీన్, డీపీఎం పెన్షన్స్ ఎ. సతీష్ , గిరి బాబు, ఆన్‌లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, పోస్టల్ డిపార్ట్మెంట్ ఏఎస్‌పీ కృష్ణ, నవీన్, భాస్కర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.





# పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య ఆధ్వర్యంలో జనగామ తహసీల్దార్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని అన్నారు. జనగామ మండలంలో 1100 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 150 మాత్రమే పరిష్కారం చేసినట్టు మిగిలిన సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. అధికారులు స్పందించి అందరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఉర్సుల కుమార్, జిల్లా నాయకులు బోడ రాములు , కాసాని సిద్దులు, కర్రే సత్తయ్య, కర్రె బీరయ్య బాల్దె అంజయ్య, కందుల వెంకన్న, రైతులు పాల్గొన్నారు.



# మాస్టర్ జీలో వినాయక చవితి సెలబ్రేషన్స్

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ రెడ్డి కాలనీలోని వికాస్ మాస్టర్ జీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వినాయక చవితి సెలబ్రేషన్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాన్విక పార్వతి వేషధారణలో, అక్షయ శివుడి వేషధారణలో మరో విద్యార్థి వినాయకుని వేషధారణలో నాటికలు, పద్యాలు, ప్రదర్శనలతో తన ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతిని తెలుసుకునే ఆసక్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాగి వాణి , ఏఓ నాగరాజు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పసరమడ్ల విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ




**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం పసరమడ్ల గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కావలసిన రాత కాపీలు (లాంగ్ నోట్ బుక్స్) లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ వారు వితరణ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో జరిగిన నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఆబాద్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. ప్రత్యేకించి విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనగామ ఆబాద్ క్లబ్ సభ్యులను ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో ఈ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య విషయంగా సహాయ కార్యక్రమాలు అందజేస్తామని ప్రకటించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధచూపి చదవాలని అన్ని సమస్యలకు పరిష్కారం చూపించే విద్య పట్ల ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. క్లబ్ కోశాధికారి సుదగాని ప్రవీన్ ఈ గ్రామానికి చెందినవాడు కనుక ఆయన కోరిక మేరకు ఈ సంవత్సరం ఈ పాఠశాలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు లయన్ కారంపూడి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో రీజన్ చైర్మన్ లయన్ రామిని శ్రీనివాసులు, జోన్ చైర్మన్ ఫజ్జూరి లక్ష్మీనరసయ్య, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ కె. రాజశేఖర్ రెడ్డి. క్లబ్ కార్యదర్శి పులుగం సురేష్, కోశాధికారి సుధగాని ప్రవీణ్, ఉపాధ్యాయులు సోమనర్సయ్య నేత, శ్రీనివాసు, మాధవి, హేమలత పాల్గొన్నారు.